
# అబ్బాయిగారి పెళ్ళి



కాకినాడ నాన్-స్టా ' బస్ ఆర్టీసీ కాం్లెక్స్‌లో ప్లాట్‌ఫాం నెంబరు-5 మీద రెడీగా వుంది.

ఆశీర్వాద్ గబగబ పరుగులాంటి నడకతో వచ్చి బస్సెక్కా-డు.

"సెక్ సీట్ నెంబరు పక్టైనె ది మీదేనా?" డ్రైవర్ అడి డు.

"యస్.." జవాబిచ్చాడు శీర్వాద్.

"మీ కోసమే వెయిటింగ్ స ! ఇక రారేమోనని వెళ్ళిపో మను కుంటున్నాను!" అంటూ డో లాక్ చేసి తన సీట్లోకి వెళ్ళి స్‌ను స్టార్ట్ చేసాడు.

ఒక్కసారి బస్ అంతా కలిం చూసాడు ఆశీర్వాద్.

మధ్యలో ఒకే ఒక్క సీటు ఖ ళీగా కన్పిస్తోంది. బహుశా అదే తనద అయ్యుంటుంది. అక్కడికి వెళ్లి నెంబర్ చూసాడు.

యస్-తనదే! డబుల్ సీట్!

తన సీట్లో కూర్చుని తనతో తీసుకొచ్చిన బ్రీఫ్‌కేస్‌ని తన కాళ్ళ దగ్గర పెట్టుకుని...పక్కకి చూస డు.

సరిగ్గా అదే సమయంలో వి తో పక్కన కూర్చున్న 'ఆమె' కూడ తన వైపు చూసింది.

ముగ్ధమనోహరమైన రూపం అత్యద్భుతమైన సౌందర్యం!

గవర శ్యామలాక్ష

సన్నగా మెరుపు తీగలా వుంది!

మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే వుంది.

కోలముఖం, పెద్దకళ్ళు, చిన్ని ముక్కు, లేత గులాబీ రం లో ఉన్న పెదవులు, బంగారు చాయ.

ఎందుకో మళ్ళీ చూడాలనిపి ంచింది.

సభ్యత-సంస్కారం అడ్డొచ్చి ది.

ఆమె ఏదో మేగజైన్ చూస్తో ).

మధ్య-మధ్యలో తలెత్తి- కిటి కో నుంచి బయటకు చు స్తోంది.

అలా... ఆమె బయటకు చ సినప్పుడల్లా ఆశీర్వాద్ ఆ ను అబ్జర్వ్ చేస్తున్నాడు.

నెమ్మదిగా..నిగారింపుగా వుం కే... రవిక కూడా పట్టనట్టుగా వున్న ఎద నిండుదన ..పలుచని పొట్ట.. సన్నగా సింహంలాంటి న డుము..వాహ్!

తను ఇంతకు ముందు చాలా ంది అమ్మా యిల్ని చూసాడు.

కానీ- ఇంత దగ్గరగా పక్కనే ార్చుని 'ఇలాంటి' దృష్టితో చూడ లేదు.

వాళ్లలో లేని కొత్త అందాలేవో 'ఈమె'లో కనబ డుతున్నాయి.

తన మనసు పటం తప్పుతూంది.

తనలో ఒక చిలిపి ఊహ. ఆమెను తాకుతూ కూర్చోవాలనిపించింది.

ఆమె విండోలోంచి బయటకు చూస్తున్నప్పు డల్లా, తను కొంచెం కొంచెంగా ఆమె వైపు జరుగుతున్నాడు.

తను ఆమెవైపు కదుల్తున్నప్పుడల్లా ఆమె కూడా కొంచెం కొంచెంగా అటు జరిగిపోతూ..ఒదిగి..ఒదిగి కూర్చుంటోంది.

ఇక లాభం లేదు. నిద్రపోతున్నట్టుగా నటిస్తూ, ఆమెను తాకాలనుకున్నాడు.

తన రెండు కాళ్ళను ముందు సీటు కిందకు చాపి, తన సీట్లో రిలాక్స్‌డ్‌గా వెనక్కివాలి, చేతులు కట్టుకుని కళ్ళు మూసుకున్నాడు.

బస్సు కుదుపులకీ, మలుపులకీ తన భుజాలతో ఆమె భుజాలు తాకుతున్నాడు.

A అడల్ట్స్ ఓన్లీ కథ!

సరిగ్గా తన ఎడమచేతి వే )చివరలు ఆమె పొట్టని తా )కుతున్నాయి.

నిద్రపోతున్నట్టుగా నటి స్తానే... ఆమె వైపు తలవాల్చి పడుకున్నాడు.

అంత అందమైన అమ్మా )యితో పక్కన కూర్చుని ప్ర యాణం చేయడం ఆశీర్వాద్‌కి ఎంతో హాయిగా )ంది!

బస్ అసలే స్పీడుగా వెళు )న్నదేమో కుడివైపుగా మ )పు తిరిగేసరికి తన తల ఆమె భుజం మీద పడిం ).

''హలో సార్... మిమ్మల్ని !''

ఆశీర్వాద్ పలకలేదు.

''ఏవండీ మిమ్మల్నే'' గ )గా పిల్చింది.

ఆశీర్వాద్ గభాల్న లేచి.. )టారుగా కూర్చున్నాడు.

''కొద్దిగా అటువైపు జరు )డి. నిద్రపోతూ మీరు నా )ద తూలి పడిపో తున్నారు''

''సారీ!'' అన్నాడు.

ఆమె తన చేతిలో వున్న )క్లీని మూసేసి చీరపైటను )న భుజాల నిండుగా కప్పుకుని, కిటికీలో )నుంచి బయటకు చూస్తూ కూర్చుంది.

ఆమె మాటల్ని ఎవరైనా )న్నారేమోనని ఆశీర్వాద్ చు )ట్టూ చూసాడు.

ఊహూ.. అందరూ చిన్న 'కునుకు' తీస్తున్నారు.

బస్ యలమంచిలి దాటే )ట్టుగా వుంది.

''ఏవండీ... ఆ వీక్లీని ఒక )సారిస్తారా?'' అడిగాడు.

ఆమె తన వైపు చిరాగ్గా చ )సి మేగజైన్‌ని అందించింది.

ఎందుకో ఆమెను చూస్తో )టే ఆశీర్వాద్‌కి నవ్వొస్తోంది.

ఎందుకంటే, ఇంతకుము )ను తను ఆమె వైపు జరిగిన )ప్పుడు ఆమె మరింత ముడుచుకుపో )గా విండో వైపు జరగడం!

తను నిద్రపోతూ ఆమె మీ )ద తూలి పడ్డప్పుడు ఆమె )రుబురు లాడటం!

ఆ చిరుకోపంలో ఆమె మ )ంత అందంగా కన్పి స్తోంది!

ఆ ముఖాన్ని రెండు చేతు )లా గట్టిగా పట్టు కుని, దగ్గరకి తీసుకుని, ఆ అ )ధరాల్ని గాఢంగా చుంబించాలన్పిస్తోంది

పుస్తకంలోని పేజీలను తిర )గేస్తున్నాడే కానీ మేటర్ తలకెక్కడం లేదు

ఓ పావుగంట తర్వాత పుస్త )కాన్ని తిరిగి ఇచ్చేస్తూ ''థేంక్యూ'' )న్నాడు.

''బైదిబై... నా పేరు ఆశీర్వా )ద్! సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ని. బెంగుళూ )రులో ఉద్యోగం!'' ఇంకా తన వివరా )లు చెబుతుండగానే తన మాటల్ని ఆమె మధ్యలోనే కట్ చేసేసింది

''సారీ సర్! ఇలాంటి బస్ )ప )రిచ యాలు, ట్రైన్ పరిచయాలు నా )కు ఇష్టం వుండదు. ముందు ఊరు పేరు )అడుగు తారు. ఆ తర్వాత ఫోన్ నెంబర్ )... ఇలా దీన్ని సాగ దీసి ఎక్కడికో తీసుకు వెళతార )'' తను చెప్పాలనుకున్న ఆ మూడు మాటల్నీ గబగబా )చెప్పేసి తల అటువైపు తిప్పే )సు కుంది.

ఆశీర్వాద్ నిశ్చేష్టుడయ్యాడు

అహం దెబ్బతింది.

ఎంత అహంకారం! ఏదో సరదాగా పరిచయం చేసుకోవాలనుకుంటే ఇలాంటి మాటలంటుందా? తను పెద్ద అందగత్తెననుకుంటుంది... దూరంగా జరిగాడు.

మళ్ళీ ఎందుకో ఆలోచించాడు.

తనేమైనా ఓవర్ యాక్షన్ చేసాడా?

లేదే? ముందు చేసిన చిలిపి చేష్టలకి అపార్థం చేసుకుందేమో?!

బస్సు కాకినాడ చేరుకుంది.

★ ★ ★

సాయంత్రం ఏడు గంటలు!

కళ్యాణ మండపం అంతా హడావిడిగా వుంది.

ఒక పక్క భోజనాల గందరగోళం. మరో పక్క వచ్చిపోయే బంధువుల సందడి!

ఇదేమీ పట్టనట్టుగా ఆశీర్వాద్ ఒక పక్కన కుర్చీలో కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు.

సరిగ్గా ఆ సమయంలోనే వచ్చాడు తన కజిన్ ప్రకాశం.

''ఒరేయ్ ఆశీర్వాద్! ఎంత సేపయిందిరా వచ్చి?''

''ఓ... అరగంట!'' అన్నాడు.

ప్రకాశం వెనుకనే వచ్చిన అమ్మాయిని చూసి ఆశ్చ ర్యపోయాడు.

నాన్‌స్టాప్... బ్యూటీస్పాట్!



## కస్సుమన్న ప్రియాంక చోప్రా

నేను ఫేస్ లిఫ్టింగ్ చేయించుకున్నాననీ, ముక్కుకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నా ననీ... ఇలా యిష్టమున్నట్టు పత్రికలు రా స్తున్నాయి. అవి చదివి నేనే ఆశ్చర్యపోతు న్నాను. ఇంతకీ నా వయసెంతనీ, 19 ఏళ్లు. ఈమాత్రానికే నేను సర్జరీలు, ఫేస్ లిఫ్టింగ్‌లూ చేయించుకోవాలా? అయినా నాకేం, నేను అందంగానే వున్నాగా. అవన్నీ నాకెందుకు? అందంగా లేని వాళ్లకే అవన్నీ... అంటూ గయ్ మంటోంది ప్రియాంక చోప్రా.

సరే ప్రియాంకా! నమ్ముతాం. మరి ఆమధ్య మీరు విదేశాలకి వెళ్లి ఉండి వచ్చింది ఎందుకని అడుగుతు న్నారు మా ప్రేక్షకులు- అంటే కస్సుమని చూసి అక్కడినుంచి మిస్సయింది.

తారల తీరులే అంత!

''హలో!'' పలకరించాడు.

''హలో!'' అంది ఆమె కూ ా.

''ఏవిటీ మీ ఇద్దరికీ ఇంతకు ముందే పరిచయం ఉందా?'' ప్రకాశం అడిగాడు.

''లేదురా.. బస్‌లో కలిసాం. ంతే!'' అన్నాడు ఆశీర్వాద్.

''ఓస్... అంతేనా!'' అంటు ప్రకాశం నవ్వేసాడు.

''చూడు భావనా! వీడు మ కజిన్ ఆశీర్వాద్! సాఫ్ట్‌వేర్ ఇంజనీర్! బెంగుళూర్‌లో ఉద్యోగం! బైదిబై.. ఒ య్-ఆశీర్వాద్ ఈ అమ్మాయి పేరు భావన! ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్! ఉం ది. మీ విశాఖపట్నంలోనే. మనకు తెలిసిన వాళ్ళే'' అంటూ ఇద్దరినీ పరిచ ం చేసాడు.

''మీరు మాట్లాడుతూ వు ండి-ఇప్పుడే వస్తా!'' అంటూ ప్రకాశం వెళ్ళిపోయాడు.

''సారీ.. ఉదయం బస్‌లో ా మాట్లాడినందుకు. మీరు మా బంధువులని తెలిసుంటే.. అలా ప్రవర్తిం ాన్ని కాదు!''

''బంధువులని తెలిస్తే.. నేనే ం చేసినా ఊరుకుంటారా?'' అన్నాడు.

మళ్ళీ అదే చూపు.. చివాల్న ూసింది.

ఆశీర్వాద్ నవ్వుకున్నాడు.

మాటల్లోనే ఆమె వివరాల తెలుసుకున్నాడు.

తన వివరాలు కూడా ఆమె చెప్పాడు.

ప్రకాశం వచ్చి ఇద్దర్నీ భోజ లకి తీసుకువెళ్లాడు.

★ ★ ★

''అమ్మా... నీకో శుభవార్త '' అన్నాడు ఆశీర్వాద్.

''ఏవిట్రా?'' అంటూ ఆ ర్వాద్ దగ్గరకొచ్చింది వాళ్ళమ్మ.

''నిన్న కాకినాడ పెళ్ళికి వెళ ను కదా! అక్కడ నేనొక అమ్మాయిని చూశాను''

''ఒకమ్మాయినే కదా! ఇద్దరిని కాదు కదా!'' అంది అప్పుడే బయట నుంచి వచ్చిన ఆశీర్వాద్ చెల్లెలు చందన.

''జోకు చాలా బాగుంది గానీ నువ్వు కాసేపు నోర్మూసుకో'' కసిరాడు ఆశీర్వాద్.

చందన ముసిముసిగా నవ్వుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది.

''మనకు తెలిసిన వాళ్ళేనట! ప్రకాశ్ పరిచయం చేసాడు. ఇక్కడే దసపల్లా హిల్స్‌లో వుంటున్నారట! అమ్మాయి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్!''

''అయితే.. ఇప్పుడేంటట!''

''అమ్మా! మీరు మరీ ఓవర్ యాక్షన్ చేస్తున్నారు! ఆ అమ్మాయి నాకు నచ్చింది. వెళ్ళి వాళ్ళ పెద్దలతో మాట్లాడి సంబంధం కలుపుకురండి!''

ఆ అమ్మాయి తాలూకా వివరాలు, అడ్రస్ అన్నీ ఒక పేపర్ మీద రాసి.. అమ్మకి అందించాడు ఆశీర్వాద్.


''ఏవిట్రా మేము ఇన్నాళ్ళు ఎక్కడికి రమ్మన్నా వచ్చేవాడివి కాదు. ఎప్పుడైనా ఏ అమ్మాయినైనా చూడటానికి పెళ్ళి చూపులకి రమ్మన్నా బెట్టు చేసేవాడివి. ఇంత సడెన్‌గా.. కొంపతీసి 'లవ్'కాదు కదా?!''

''అబ్బా! అలాంటిదేమీ లేదమ్మా! జస్ట్ బస్‌లో పరిచయం అంతే! అంతకు మించి మా ఇద్దరి మధ్యన ఏం లేదు! అమ్మాయి అందంగా వుంది. చదువుకుంది. మీక్కూడా నచ్చుతుందనే అనుకుంటున్నాను'' అని చెప్పి తన గదిలోనికి గబగబా వెళ్ళిపోయాడు.

ఆశీర్వాద్ వెళ్ళిన వైపు చూస్తుండిపోయింది జానకమ్మ.

ఇంజనీరింగ్ చదువుకుని, అంత పెద్ద ఉద్యోగం చేస్తూ కూడా పెళ్ళి విషయం చెప్పడానికి కూడా మొహమాటపడిపోతున్న కొడుకుని చూసి నిండుగా నవ్వుకుంది జానకమ్మ.



★ ★ ★

ఫస్ట్‌నైట్!

గదంతా అగరొత్తుల వాసన మంద్రంగా అలుముకుంది.

గది మధ్యలో డబుల్ కాట్ బెడ్. రకరకాల పూవులతో డెకరేట్ చేయబడి అందంగా వుంది.

మంచానికి ఒక పక్కన టీపాయ్ మీద రకరకాల స్వీట్స్.. ఫ్రూట్స్! అగరొత్తుల స్టాండ్..గ్లాసు నిండుగా పాలు!

ఆశీర్వాద్ కిటికీ దగ్గర నిలబడి, ఆకాశంలో నిండుగా వున్న పౌర్ణమి చంద్రుడ్ని చూస్తున్నాడు.

కిటికీలో నుంచి వస్తున్న వెన్నెల..గదిలో కొంతమేర అలుముకుంది.

ఇంతలో తలుపు దగ్గర చప్పుడయింది.

వెనక్కి తిరిగి చూసాడు.

అమ్మలక్కలు 'భావన'ని లోపలికి తీసుకొచ్చి, నవ్వుకుంటూ జోకులేసుకుంటూ బయటకు వెళ్ళిపోయారు.

ఆశీర్వాద్ తలుపు గడియ వేసి, భావన భుజాల మీద తన చేతులు వేసి మంచం దగ్గరకు తీసుకొచ్చి. కూర్చోబెట్టాడు.

ఎంత పెద్ద చదువులు చదివినా..ఎంత గొప్ప పదవుల్లో వున్నా ఆడదానికి సహజంగా వుండే సిగ్గూ..బిడియం అది!

తను కూడా ఆమె పక్కన కూర్చున్నాడు.

''థాంక్యూ..చందన!'' అన్నాడు ఆశీర్వాద్.

''అదేంటి..ఈ టైంలో మా చెల్లాయ్‌కి కృతజ్ఞతలు చెప్తున్నారు?'' అడిగింది భావన.

''ఎందుకంటే ఈ పెళ్ళి ఆమె వలనే అయినట్టుగా వుంది. ఆరోజు కాకినాడకు నేను టాక్సీలో వెళతానంటే... ఎందుకన్నయ్యా! అంత దూరం టాక్సీలో..కాకినాడకి నాన్‌స్టాప్ వుంది. జర్నీ కూడా కంఫర్టబుల్‌గా వుంటుందని చెప్పి ట్రావెల్స్ వాళ్ళ దగ్గరకెళ్ళి తనే టికెట్టు బుక్‌చేసి తెచ్చింది. ఆ తర్వాత జరిగిన కథ నీకు తెలుసు కదా?!'' అంటూ నవ్వాడు.

''ఇంతకీ మనది లవ్ మేరేజా? ఏరేంజ్డ్ మేరేజా?'' ప్రశ్నించాడు ఆశీర్వాద్.

'లవ్ కమ్ ఎరేంజ్డ్ మేరేజ్ అనబడే ప్లాన్డ్ మేరేజ్.' మనసులోనే అనుకుంది భావన.

ఇది ఒక పథకం ప్రకారం జరిగిన పెళ్ళి!

జరిగిన సంఘటనలు గుర్తుకొచ్చాయి భావనకి. ఈ ప్లాన్‌కి మూల కారణం చందనే.

చందన తనకి కాలేజ్‌మేట్.. జూనియర్!

ఇద్దరికీ బాగా ఫ్రెండ్షిప్ కుదిరింది. అప్పటికే వాళ్ళన్నయ్య ఆశీర్వాద్ బెంగుళూర్ వెళ్ళిపోయాడు ఉద్యోగరీత్యా. తనకీ..ఆశీర్వాద్‌కీ అసలు పరిచయం లేదు.

తను అందంగా వుంటుంది. వాళ్ళింట్లో వాళ్లందరికీ నచ్చింది తను.

ఎలాగైనా తననే ఆశీర్వాద్‌కి చెయ్యాలనుకున్నారు.

కానీ... ఆశీర్వాద్‌కి ఇప్పట్లో అప్పుడే పెళ్ళి చేసుకోవడం ఇష్టం లేదుట.

సరిగ్గా అప్పుడే కాకినాడలో వాళ్ళ బంధువుల పెళ్ళికి ఆశీర్వాద్‌ని పంపించారు. తన అందం మీద తనకి నమ్మకం ఒకసారి ఆశీర్వాద్ తనని చూస్తే లైక్ చేస్తాడని!

అసలు కాకినాడ నాన్‌స్టాప్‌కి తమ రెండు టిక్కెట్లను ఒకేసారి ట్రావెల్స్ వాళ్ళ దగ్గర బుక్ చేసుకొచ్చింది చందన. పక్క పక్క సీట్లు!

బస్సులో పెళ్ళిచూపులు! నవ్వొచ్చింది భావనకి.

అసలు ఆశీర్వాద్‌ది కూడా ప్లీజింగ్ పర్సనాలిటీ. ఆరడుగుల ఎత్తు. తెల్లగా వుంటాడు! టక్ చేసుకుని కంపెనీ 'మోడల్'లా వుంటాడు.

ఆరోజు బస్‌లో అతని పక్కన కూర్చుని... అలా ప్రయాణం చెయ్యడం తనకే థ్రిల్లింగ్‌గా అన్పించింది.

చందన వాళ్ళ కజిన్ ప్రకాశం కూడా కాస్తంత సాయం చేశాడు. కాకినాడ పెళ్ళిలో ఎవరూ తనకి తెలీదు. ప్రకాశ్‌తో చందన అన్ని వివరాలు చెప్పి తనని ఆ పెళ్ళికి పంపించింది.

''ఏయ్! భావనా! ఏవిటి ఆలోచిస్తున్నావ్!?''

''ఆ..ఏమీలేదూ!? బస్‌లో తమరి చిలిపి చేష్టలు గుర్తుకొచ్చాయి. మీ ఇంట్లో వాళ్ళకి తమరి సంగతి తెలీదు. చాలా బుద్ధిమంతుడనుకొంటున్నారు''

''ఇంకా..అంతేననుకుంటున్నావా చాలా చూపిస్తాగా?!'' అంటూ ఆమెని మంచమ్మీదకు తోసి..ఆక్రమించుకోబోయాడు.

''ఆ..ఆ..ఆగండి కిటికీలో నుంచి ఎవరో చూస్తున్నారు''

## లవ్వంటే ఏంటి?

**జ్యోతిక గుర్తుందా? అరేబియా గుర్రం నగ్మా సిస్టర్. అక్కలా మరీ అంత వైట్ కాకపోయినా మంచి కండపుష్టి వుంది. లవ్ గురించి అడిగితే వెంటనే ఫేస్‌లో బ్లాంక్ మాడ్యులేషన్ ఫిక్స్ చేసి "లవ్వంటే ఏమిటి? ఈ ప్రేమా దోమా నాకు తెలియదు. అయినా మీకో విషయం తెలుసా? ప్రేమ కూడా దోమలాంటిదే. ప్రేమదోమ కుడితే, లవ్ మలేరియా వస్తుంది." అంటూ లెక్చరిస్తోంది. ఇంతకీ ప్రేమ గురించి జ్యోతికకు తెలిసినట్టా, తెలియనట్టా?**



ఆశీర్వాద్ కంగారుగా లేచి కిటికీ వైపు చూసాడు. ''ఎవరూ లేరు'' జారిపోతున్న పంచెను రెండు చేతులతో మీదకు లాక్కుంటూ అన్నాడు.

ఆశీర్వాద్‌ని అలా చూసి నిండుగోదారిలా గలగలమని నవ్వింది భావన!

''ఇదేనేంటి..అయ్యగారి డేరింగ్! అండ్ డేషింగ్!'' నవ్వుతూ కిటికీలో నుంచి చందమామని చూపించింది.

''మరి అదే..ఓవర్ యాక్షన్ అంటే! ఇది బస్ కాదు నిజం అనుకోడానికి..నమ్మేందుకు ఎవరూ లేరు!'' అంటూ భావనని ఆక్రమించుకున్నాడు. చేత్తో పక్కనున్న లైట్ స్విచ్ ఆఫ్ చేసాడు.

''ఛీ..అలా చూడటానికి సిగ్గుగా లేదూ!?'' అంటూ మేఘమాల చందమామ ముఖాన్ని తన చేతులతో మూసేసింది.